క్లుప్తంగా

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా



సమస్యలు తెలుసుకుంటున్న సురేశ్‌రెడ్డి

సుల్తానాబాద్‌రూరల్‌: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల సురేశ్‌రెడ్డి అన్నారు. సుల్తానాబాద్‌ మండలం రామునిపల్లిలో ఆదివారం బ్రేక్‌ ఫాస్ట్‌ విత్‌ జీఎస్‌ఆర్‌ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీజేపీ నాయకులు సమ్మిరెడ్డి, కుమార్‌రెడ్డి, వీరయ్య, రామస్వామి, లక్ష్మీరాజం, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

బట్ట సంచులను వాడుదాం



బట్ట సంచులు పంపిణీ చేస్తున్న సభ్యులు

కాల్వశ్రీరాంపూర్‌: 'బట్ట సంచులను వాడుదాం –ప్లాస్టిక్‌ వినియోగానికి స్వస్తి పలుకుదాం' అని కేసీఆర్‌ సేవాదళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు దండె వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఆదివారం ప్లాస్టిక్‌ వినియోగంతో కలిగే అనర్థాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌ వినియోగంతో ప్రజలకు క్యాన్సర్‌తోపాటు పర్యావరణానికి పెను ప్రమాదం పొంచి ఉందన్నారు. జూలపల్లి జెడ్పీటీసీ కేసీఆర్‌ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్‌ నేతృత్వంలో ఇంటింటికీ బట్ట సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేసీఆర్‌ సేవాదళం జిల్లా ప్రధాన కార్యదర్శి చాతాళ్ల కాంతయ్య, జిల్లా నాయకులు బొద్దుల సాయినాథ్‌, గాజంగి శ్యామల, వెంగళ సందీప్‌ పాల్గొన్నారు.

రేషన్‌ డీలర్ల సంఘం ఎన్నికలు



ఎన్నికైన అధ్యక్షుడు, కార్యదర్శులు

కాల్వశ్రీరాంపూర్‌: రేషన్‌ డీలర్ల సంఘం మండలం కార్యవర్గం ఎన్నికలు ఆదివారం జరిగాయి. అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన తాండ్ర సురేశ్‌, ఉపాధ్యక్షులుగా సర్దన్‌ శంకర్‌, రామన్న, మహేశ్‌, ప్రధాన కార్యదర్శిగా నాగుల మల్యాల సదానందం, సహాయ కార్యదర్శిగా పెనుగొండ లక్ష్మణ్‌, కోశాధికారిగా ముదురుకోళ్ల కవిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

రామగుండం: ఇటీవల కురిసిన వర్షాలకు వచ్చిన వరదలతో నష్టపోయిన పంట చేలను గుర్తించి రైతాంగాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్‌ చేసింది. ఈ మేరకు ఆదివారం అంతర్గాం మండల కేంద్రంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సంఘం ప్రతినిధులు మాట్లాడారు. భారీ వర్షాలతో పొలాల్లో ఇసుక మేటలు వేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికే వరి, పత్తి నాట్లు వేసిన రైతులు ఆర్థికంగా నష్టపోయారని, వారందరినీ గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రతినిధులు మేర్గు చంద్రయ్య, కొల్లూరి మల్లేశం, వెల్తురు సదానందం, వేల్పుల సాంబయ్య, తమ్మనవేణి రాజకొమురయ్య, లింగంపల్లి శంకర్‌, తోకల శంకరయ్య, మురుకుంట్ల శ్రీనివాస్‌, నజీరొద్దీన్‌, రాములు, కృపాకర్‌, చంద్రమౌళి ఉన్నారు.

ఉచితంగా షుగర్‌ పరీక్షలు



షుగర్‌ పరీక్షలు చేస్తున్న క్లబ్‌ ప్రతినిధులు

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని ఓల్డ్‌ అశోక థియేటర్‌ ఎదుట లేబర్‌ అడ్డా ప్రాంతంలో శతాబ్ది లయన్స్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా షుగర్‌ పరీక్షలు నిర్వహించారు. షుగర్‌ రాకుండా షుగర్‌ వచ్చిన వారు పాటించాల్సిన ఆహార నియమాలు, వ్యాయామంపై అవగాహన కల్పించారు. అలాగే లయన్స్‌ క్లబ్‌ ఇంటర్నేషనల్‌ డైరెక్టర్‌ ఘట్టమనేని బాబురావు పుట్టినరోజు సందర్భంగా స్థానిక సీతానగర్‌లోని మార్కెట్లో అన్నదాన చేశారు. శతాబ్ది లయన్స్‌ క్లబ్‌ అధ్యక్షుడు కంకణాల ముకుందరెడ్డి, జనరల్‌ సెక్రటరీ బాలసాని స్వామిగౌడ్‌ తోపాటు దీవెనని శ్రీనివాసరావు, కాసర్ల సురేందర్‌రెడ్డి, ఏలేశ్వరం చంద్రమౌళి, చింతలపల్లి కిషన్‌రావు పాల్గొన్నారు.

ధ్వంసమవుతున్న రోడ్లు

- యథేచ్ఛగా రహదారులపై కేజ్‌వీల్స్‌ ట్రాక్టర్లు
- దృష్టిసారించని అధికారులు
- నియంత్రించాలంటున్న ప్రజలు



ధూళికట్ట–ఎలిగేడు ప్రధానరోడ్డుపై వెళ్తున్న కేజ్‌వీల్స్‌ ఉన్న ట్రాక్టర్‌

ఎలిగేడు: గ్రామీణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ప్రతి ఏటా రూ.కోట్లు వెచ్చించి బీటీరోడ్లు నిర్మాణం చేపడుతోంది. కానీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా రోడ్డు వేసి నెలలు గడవకముందే కేజ్‌వీల్స్‌ ట్రాక్టర్లు రోడ్లపై యథేచ్ఛగా తిరుగుతుండడంతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయి.

పట్టించుకోని అధికారులు

ప్రస్తుత ఖరీఫ్‌ పంటలో భాగంగా వరినాట్లు వేస్తున్న తరుణంలో ట్రాక్టర్లకు కేజ్‌వీల్స్‌ అమర్చి పొలం దుక్కులు దున్నుతారు. అయితే ఒక పొలం నుంచి మరో పొలానికి వెళ్లేందుకు రోడ్లపైనే కేజ్‌వీల్స్‌ ట్రాక్టర్లు తిరుగుతుండడంతో రోడ్లు పాడవుతున్నాయి. కేజ్‌వీల్స్‌తో వెళ్లేటప్పుడు రోడ్లు ధ్వంసం కాకుండా కేజ్‌వీల్స్‌కు రక్షణ పట్టీలు తొడిగితే రోడ్లకు ఎలాంటి నష్టం జరగదు. అయితే ట్రాక్టర్లను ఎలాంటి రక్షణ కవచాలు లేకుండా మండలంలోని 12 గ్రామాల్లో కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్లు తిరుగుతున్నప్పటికీ పోలీసుశాఖ, రెవెన్యూ సిబ్బంది చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

రోడ్లన్నీ ధ్వంసం..

మండలంలోని లోకపేట, ముప్పిరితోట గ్రామాల మధ్య, ధూళికట్ట–ముప్పిరితోట, ఎలిగేడు–ధూళికట్ట, ఎలిగేడు–ర్యాకల్‌దేవుపల్లి, ఎలిగేడు–నారాయణపల్లి, నర్సాపూర్‌–శివుపల్లి గ్రామాలు, ఎలిగేడు–లాలపల్లి, ముప్పిరితోట–ర్యాకల్‌దేవుపల్లి నుంచి నారాయణపూర్‌ మధ్య గల రోడ్డు, ఎలిగేడు, సుల్తాన్‌పూర్‌, బుర్హాన్‌మియాపేట క్రాస్‌రోడ్డు మధ్య ఉన్న బీటీరోడ్లు కేజ్‌వీల్స్‌ ట్రాక్టర్లు నడవడంతో దెబ్బతింటున్నాయి. అంతేకాకుండా పొలాలకు వెళ్లే, ఇతర మట్టి రోడ్లన్నీ కేజ్‌వీల్స్‌ ట్రాక్టర్లు నడవడంతో వర్షాకాలంలో బురదమయంగా మారి రైతులు నడవలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇప్పటి వరకు మండలంలో కేజ్‌వీల్స్‌ ట్రాక్టర్లను సీజ్‌ చేసినట్టు, జరిమానా విధించిన దాఖలాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ యజమానులు, డ్రైవర్లు రోడ్లపైనే కేజ్‌వీల్స్‌తో ఇష్టారాజ్యంగా నడిపిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు నియంత్రణ చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అధికారులు చర్యలు తీసుకోవాలి



మండలంలోని రోడ్లన్నీ కేజ్‌వీల్స్‌ ట్రాక్టర్లు నడవడంతో ధ్వంసమై ప్రమాదకరంగా మారాయి. ముప్పిరితోట, ధూళికట్ట గ్రామాల రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి రోడ్లు ధ్వంసం కాకుండా చూడాలి.

– కోటగిరి మనోజ్‌, ధూళికట్ట, ఎలిగేడు

నిఘా పెట్టాం



కేజ్‌వీల్స్‌తో రోడ్లపై ట్రాక్టర్లను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం. కేసు నమోదు చేసి, వాహనాలను సీజ్‌ చేస్తాం. గ్రామాల్లో ఇప్పటికే గ్రామ పోలీసులతో నిఘా పెట్టాం. కేజ్‌వీల్స్‌కు పట్టీలను బిగించుకుంటే రోడ్లు ధ్వంసం కావు. ట్రాక్టర్‌ డ్రైవర్లు, ఓనర్లు గమనించాలి.

– వెంకటకృష్ణ, ఎస్సై, జూలపల్లి

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కుల పంపిణీ

పెద్దపల్లిరూరల్‌: పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని 173 మంది లబ్ధిదారులకు రూ.57.65లక్షల విలువైన చెక్కులను మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ మమతారెడ్డి ఆదివారం అందజేశారు. జెడ్పీటీసీ రామ్మూర్తి, మార్కెట్‌ చైర్మన్‌ జడల సురేందర్‌, ఎంపీపీ బండారి స్రవంతి, తీగల సదయ్య, సంతోష్‌, మాధవి, వాసు ఉన్నారు.



చెక్కు అందజేస్తున్న చైర్‌పర్సన్‌ మమతారెడ్డి

బామ్లానాయక్‌తండాలో..

పాలకుర్తి: మండలంలోని బామ్లానాయక్‌తండాలో ఆదివారం సీఎంఆర్‌ఎఫ్‌ నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామానికి చెందిన బదావత్‌ మంగమ్మ, ఇస్లావత్‌ రాతు, బదావత్‌ అంజలి అనారోగ్యంతో ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందారు. వైద్యఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. కాగా జెడ్పీ చైర్మన్‌ పుట్ట మధుకర్‌ చొరవతో మంగమ్మకు రూ.28వేలు, రాతు రూ.20వేలు, అంజలికి రూ.20వేల విలువ గల చెక్కులు మంజూరయ్యాయి. చెక్కులను బీఆర్‌ఎస్‌ సీనియర్‌ నాయకులు ఫీట్ల గోపాల్‌ లబ్ధిదారులకు అందజేశారు. కన్నాల సింగిల్‌విండో వైస్‌చైర్మన్‌ కుడిక్యాల సురేశ్‌, మాజీ ఉపసర్పంచ్‌ పుప్పాల దయానందం, గ్రామ అధ్యక్షుడు అంజినాయక్‌, బదావత్‌ రవి, మోహన్‌ పాల్గొన్నారు.

ఎలిగేడు మండలంలో..

ఎలిగేడు: మండలంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులను ఆదివారం పెద్దపల్లి మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ డాక్టర్‌ మమతారెడ్డి, ఎంపీపీ స్రవంతి అందజేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సహకారంతో 17మంది లబ్ధిదారులకు రూ.5.46లక్షల విలువైన చెక్కులను అందజేశారు. జెడ్పీ వైస్‌చైర్మన్‌ రేణుక, సింగిల్‌విండో చైర్మన్‌ విజయభాస్కర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, నాయకులు మహేందర్‌, ప్రవీణ్‌, సమ్మయ్య పాల్గొన్నారు.

జూలపల్లిలో..

జూలపల్లి: మండలంలోని వడ్కాపూర్‌ గ్రామానికి చెందిన పాలకుర్తి తిరుపతికి మంజూరైన రూ.19వేల విలువ గల చెక్కును జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ రఘువీర్‌సింగ్‌ ఆదివారం అందజేశారు. రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు విసారపు వెంకటేశం, శ్రీధర్‌, మధుకర్‌, సుదర్శన్‌ ఉన్నారు.

షార్ట్‌ ఫిలిం నటీనటులకు ఆత్మీయ సన్మానం

రామగుండం: పట్టణంలోని తబితా ఆశ్రమంలో ఆదివారం ఫొటోగ్రాఫర్స్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో రుణబంధం షార్ట్‌ ఫిల్మ్‌ నటీనటులకు ఆత్మీయ సన్మానం చేశారు. సన్మాన గ్రహీతలు జక్కని శ్రీలత, బేబీ సహస్ర, మోదుంపల్లి రామస్వామి, కంది నాగరాజు, వేణునాయక్‌, అబ్దుల్‌ మెహరాజ్‌, నిర్వాహకులు, అసోసియేషన్‌ ప్రతినిధులు అర్శనపల్లి రాజు, ఆర్గనైజర్‌ మహేశ్‌, గ్రీన్‌ కుమార్‌ ఉన్నారు.



సన్మానిస్తున్న ఫొటోగ్రాఫర్స్‌ అసోసియేషన్‌

డైరెక్టర్‌కు సన్మానం

కమాన్‌పూర్‌: రామగిరి మండలం రామయ్యపల్లెకు చెందిన మాజీ సర్పంచ్‌, షార్ట్‌ ఫిలిం డైరెక్టర్‌ బుదార్తి బుచ్చన్నను ఎంపీపీ దేవక్క ఆదివారం రామగిరి మండలం రామయ్యపల్లిలో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వనం రాంచందర్‌రావు, మురళీధర్‌రావు, రవీందర్‌, ఆరెల్లి కొమురయ్య, కన్నూరి శ్రీశైలం, మల్లేశ్‌, శ్రీనివాస్‌, ఓదెలు, మల్లయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦బల్దియా సెక్రటరీగా అలీం

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ సెక్రటరీగా ఎం.ఎ అలీంను నియమిస్తూ రాష్ట్ర పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల ప్రభుత్వం పలువురు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లను బదిలీ చేసిన నేపథ్యంలో అలీంను రామగుండంకు బదిలీ చేసింది.

✦నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

రామగుండం: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా డిసెంబర్‌ 2020 నుంచి మార్చి 2023 మధ్య కాలంలో గ్రామాల్లో నిర్వహించిన ఉపాధి హామీ పనులపై గడిచిన వారంరోజులుగా రిసోర్స్‌ పర్సన్ల బృందం సామాజిక తనిఖీ చేపట్టింది. కాగా సోమవారం అంతర్గాం మండల పరిషత్‌ కార్యాలయంలో ప్రజల సమక్షంలో గ్రామాల వారీగా చేపట్టిన ఉపాధి పనులు, జరిగిన అవకతవకలు, ఇతరత్రా సాంకేతికపరమైన అంశాలపై ప్రజావేదికలో బహిర్గతం చేయనున్నట్లు ఎంపీడీవో యాదగిరి పేర్కొన్నారు. సమావేశానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, పీడీ తదితర ఉన్నతాధికారులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

✦స్వయంకృషితో ఉన్నత లక్ష్యం సాధించాలి

జూలపల్లి: గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగులు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చేయూత నిస్తోందని, స్వయంకృషితో ఉన్నత లక్ష్యాలను సాధించాలని నల్ల ఫౌండేషన్‌ వ్యవస్థాపక అధ్యక్షుడు, బీఆర్‌ఎస్‌ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అబ్బాపూర్‌లో బీఆర్‌ఎస్‌ నాయకుడు చొప్పరి మహేశ్‌ నూతనంగా పెట్టుకున్న షాపును ఆయన ప్రారంభించారు. మాజీ ఎంపీటీసీ కచ్చు బీరయ్య, నాయకులు నిట్టు కొమురయ్య, చంద్రయ్య, రాజయ్య, నర్సయ్య, లక్ష్మణ్‌, పొన్నం సంపత్‌, దామెర నాగరాజు, నల్ల ఫౌండేషన్‌ సభ్యులు, బీఆర్‌ఎస్‌ నాయకులు ఉన్నారు.

✦డీసీపీని కలిసిన మాజీ జెడ్పీటీసీ

సుల్తానాబాద్‌: వరంగల్‌ సెంట్రల్‌ జోన్‌ డీసీపీ ఎంఎ బారీని సుల్తానాబాద్‌ మాజీ జెడ్పీటీసీ అయిల రమేశ్‌ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను సన్మానించారు.

✦బీజేపీ నాయకుల సంబరాలు

జూలపల్లి: బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌కి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఇవ్వడంపై మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని బస్టాండు వద్ద స్వీట్లు పంపిణీ చేశారు. ఉపసర్పంచ్‌ కొప్పుల మహేశ్‌, నాయకులు కొమ్ము ఐలయ్య, ఒగ్గు మల్లేశం, రమేశ్‌, గంగారెడ్డి, సతీశ్‌, శ్రీనివాస్‌ ఉన్నారు.

✦వరద బాధితులకు పులిహోర ప్యాకెట్లు

కాల్వశ్రీరాంపూర్‌: మండలంలోని వెన్నంపల్లికి చెందిన రమేశ్‌ ఆదివారం మోరంచ వరద బాధితులకు పులిహోర, బిస్కట్లు, వాటర్‌బాటిళ్లు అందజేశారు. 400 పులిహోర ప్యాకెట్లు అందించడంతో పాటు పిల్లలకు, వృద్ధులకు బిస్కట్లు వాటర్‌బాటిళ్లు అందజేశారు.

✦విద్యార్థినికి సన్మానం

కమాన్‌పూర్‌: మండల కేంద్రానికి చెందిన అరికిల్ల అంజలి బాసర ట్రిపుల్‌ ఐటీలో సీటు సాధించగా ఆల్‌ ఇండియా అంబేడ్కర్‌ సంఘం నాయకులు ఆదివారం విద్యార్థినిని సన్మానించారు. కార్యక్రమంలో లింగయ్య, శంకర్‌, వెంకటస్వామి, రామస్వామి, మల్లేశ్‌, రాజనర్సు, కనకయ్య, సత్యనారాయణ, రవి, శంకర్‌ పాల్గొన్నారు.

తగ్గిన గోదావరి ప్రవాహం



గోదావరిలో తేలిన ఇసుక తిన్నెలు

రామగుండం: గోదావరి ప్రవాహం తగ్గుముఖం పట్టింది. నది ఒడ్డున ఉన్న శ్మశానవాటిక కనిపిస్తోంది. దీంతో పాటు శివాలయం కూడా వరద ముంపు నుంచి బయటపడింది. ఆలయ రేకులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. బురద, ముళ్లు, చెత్తకుప్పలు ఉండడంతో శ్మశానవాటికకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

రేపు సామూహిక సత్యనారాయణ వ్రతం



పోస్టర్‌ ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

కాల్వశ్రీరాంపూర్‌: మండలంలోని గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఊశన్నపల్లె గ్రామంలో అధిక శ్రావణమాసం పౌర్ణమిని పురస్కరించుకుని ఆగస్టు 1న మంగళవారం ఉదయం సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించనున్నట్లు టీటీడీ ధర్మాచార్య నరెడ్ల సదయ్య కోరారు. అభయాంజనేయ స్వామి ఆలయంలో శనివారం సర్పంచ్‌ కొనుకటి మల్లారెడ్డి, ఎంపీటీసీ కదురు మానస ఫ్లెక్సీ ఆవిష్కరించారు. ఆలయ అర్చకులు అంబరీశ్‌ శర్మ, ఆలయ చైర్మన్‌ బూడిద రామన్న, కమిటీ సభ్యులు ముస్కు తిరుపతి, సతీశ్‌, రాజిరెడ్డి, కర్రె రామన్న, అనుముల మల్లారెడ్డి, ముస్కె రవి, సుధారాణి, రమాదేవి, సనీత, లలిత, సరోజన, సృజన, రత్నమాల, పద్మ, సుగుణ పాల్గొన్నారు.

పునరుద్ధరణ పనులు ప్రారంభం



సుల్తానాబాద్‌రూరల్‌: సుల్తానాబాద్‌ మండలం నీరుకుల్ల మానేరు రంగనాయకస్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు వర్షాలకు గండి పడింది. పాలకవర్గం తీర్మానం మేరకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆదివారం రోడ్డు పునరుద్ధరణ పనులను ప్రారంభించినట్లు సర్పంచ్‌ కోటగిరి విజేందర్‌ తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రోడ్డు పనులను వెంటనే ప్రారంభించినట్లు తెలిపారు.

ఆరునెలలైనా కల్వర్టు నిర్మాణం పూర్తికాదా?

కోల్‌సిటీ: నగరపాలక సంస్థలోని 46వ డివిజన్‌లో చేపట్టిన కల్వర్టు నిర్మాణం పనులు 6నెలలైనా పూర్తికాకపోవడంపై, ఆ డివిజన్‌ బీఆర్‌ఎస్‌ సీనియర్‌ నాయకుడు, డివిజన్‌ కార్పొరేటర్‌ భర్త పాతిపెల్లి ఎల్లయ్య ఆదివారం కల్వర్టు ఎదుట నిరసన తెలిపాడు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ కల్వర్టు మీదుగా కాకతీయ నగర్‌, అడ్డగుంటపల్లి, రమేశ్‌నగర్‌ ప్రాంతాలకు నిత్యం రాకపోకలతో రద్దీగా ఉంటుందని తెలిపారు. విద్యాసంస్థల బస్సులు కూడా ఇదే కల్వర్టు మీదుగా వెళ్తాయి. వేలాది మందికి ఉపయోగపడే ఈ కల్వర్టు ప్రమాదకరంగా ఉండడంతో, నెలరోజుల్లో నిర్మాణం చేపడుతామని ఇంజినీరింగ్‌ విభాగం అధికారులు పనులు చేపట్టారు. కానీ 6నెలలు దాటినా ఇప్పటికీ పనులు పూర్తికాలేదని వాపోయారు. అధికారులకు విన్నవించినప్పటికీ, నిర్మాణ పనులు పూర్తి చేయలేదని ఆరోపించారు. అధికారులు త్వరగా స్పందించి వారంలోగా కల్వర్టు నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. అధికారులు నిర్లక్ష్యం వీడకుంటే డివిజన్‌ ప్రజలతో కలిసి మున్సిపల్‌ కార్పొరేషన్‌ను ముట్టడిస్తామని తెలిపారు.

వరద ముంపువేళ చేపలవేట వద్దు



యువతకు కౌన్సెలింగ్‌ ఇస్తున్న ఎస్సై కిరణ్‌

మంథని: బ్యారేజీలో వరద ఉధృతి ఉన్న సమయంలో చేపల వేటకు వెళ్లకూడదని మంథని ఎస్సై కిరణ్‌ సూచించారు. మంథని మండలం సిరిపురం సమీపంలోని పార్వతీ బ్యారేజీని ఆయన ఆదివారం సందర్శించారు. స్థానిక యువత అక్కడ చేపలు పట్టడాన్ని గమనించి వారికి కౌన్సెలింగ్‌ ఇచ్చారు.

లయన్స్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో వన మహోత్సవం

ధర్మారం: ధర్మారం లయన్స్‌క్లబ్‌ ఆధ్వర్యంలో మండలంలోని బొమ్మారెడ్డిపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం వనమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. గ్రామంలోని పలువురికి మొక్కలు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మొక్కల ప్రాధాన్యం గురించి క్లబ్‌ అధ్యక్షుడు పుచ్చకాయల మునీందర్‌ రెడ్డి వివరించారు. ఇంటర్నేషనల్‌ క్లబ్‌ డైరెక్టర్‌ ఘట్టమనేని బాబురావు జన్మదినం సందర్భంగా గ్రామంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మునిందర్‌రెడ్డి, జిల్లా కోర్‌టీం ప్రతినిధి సామ ఎల్లారెడ్డి, జిల్లా కోఆర్డినేటర్‌ తన్నీరు రాజేందర్‌, డిస్ట్రిక్టు చైర్‌ పర్సన్‌ డాక్టర్‌ కామని శ్రీనివాస్‌, వైస్‌ ప్రెసిడెంట్‌ తలమక్కి రవీందర్‌శెట్టి, ఇప్ప మల్లేశం,కార్యదర్శి ముజాహిద్‌, ఉప్పలంచ దయానంద్‌లు పాల్గొన్నారు.



నాటిన మొక్కతో క్లబ్‌ సభ్యులు

అన్నదానం

పెద్దపల్లిరూరల్‌: లయన్స్‌ క్లబ్‌ ఆఫ్‌ పెద్దపల్లి ఆధ్వర్యంలో ఆదివారం లయన్స్‌క్లబ్‌ ఇంటర్నేషనల్‌ డైరెక్టర్‌ గట్టమనేని బాబురావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తుర్కల మద్దికుంట గ్రామంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్‌ సభ్యులు వెంకటేశ్వర్లు, జయపాల్‌ రెడ్డి, రమేశ్‌, రాజయ్య, రాంరెడ్డి, కుమారస్వామి పాల్గొన్నారు.

నూతన కమిటీ నియామకం

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్‌ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం నూతన కమిటీని ఆది వారం నియమించారు. గ్రామ అధ్యక్షుడిగా గర్రెపల్లి సురేందర్‌, గౌరవ అధ్యక్షులుగా సిరికొండ ర మేశ్‌, గర్రెపల్లి రాజేశం, ప్రధాన కార్యదర్శులుగా శివుపల్లి లక్ష్మీనారాయణ, గర్రెపల్లి అనిల్‌, క్యాషియర్‌గా సిరికొండ ప్రసాద్‌, ఉపాధ్యక్షులుగా చెల్లోజు రంగయ్య, శివుపల్లి రమేశ్‌, కార్యదర్శిగా శివుపల్లి వెంకటేశ్వర్లు, బెజ్జంకి శ్రీనివాస్‌, సహాయ కార్యదర్శిగా తాటికొండ సతీశ్‌, పూసాల నారాయణస్వామి, వర్కింగ్‌ ప్రెసిడెంట్‌గా గర్రెపల్లి నారాయణస్వామి నియామకమయ్యారు. అధ్యక్షుడు సురేందర్‌ మాట్లాడుతూ బ్రహ్మంగారి గుడి, పోచమ్మతల్లి గుడి నిర్మించాలని తీర్మానం చేసినట్లు తెలిపారు.

ముంపు బాధితులకు శాశ్వత పరిష్కారం చూపాలి

మంథని: కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్‌ వాటర్‌ కారణంగా మంథని ప్రాంత రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, ముంపు నివారణ శాశ్వత పరిష్కారం చూపాలని మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి డిమాండ్‌ చేశారు. మంథని మండలం చిన్నఓదాల, గోపాల్‌పూర్‌ గ్రామాల్లో ఆదివారం ఆయన పర్యటించారు. రైతులతో మాట్లాడారు. రైతుల పంట పొలాల్లో ఇసుక మేటలు వేసి పంటలు పనికి రాకుండా పోయాయన్నారు. కంటితుడుపు చర్యలు మాని రైతులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, అసెంబ్లీ కోకన్వీనర్‌ నాంపల్లి రమేశ్‌, మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్‌, నాయకులు అలవేణి సమ్మయ్య, దీకొండ రవి, రాజయ్య, రాజు ఉన్నారు.



రైతులతో మాట్లాడుతున్న రాంరెడ్డి

పంచాయతీ కార్మికులను పర్మినెంట్‌ చేయాలి



రామగిరి మండలంలో..



ధర్మారం: సమ్మెలో పాల్గొన్న కార్మికులు

పెద్దపల్లిరూరల్‌: పంచాయతీ కార్మికులు తమ సమస్యల సాధన కోసం చేపట్టిన నిరవధిక దీక్షకు ఆదివారం బీజేపీ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్‌ సంఘీభావం ప్రకటించారు. జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద పంచాయతీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 25 రోజులుగా చేపట్టిన కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పంచాయతీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాజా, నాయకులు తిరుపతి, రాజయ్య, పర్శరాములు, రాజమౌళి, శ్రీనివాస్‌, సత్యనారాయణ, రమేశ్‌, శ్రీనివాస్‌, కనకయ్య, రాజమహంత, సయ్యద్‌ సజ్జత్‌, శ్రీనివాస్‌గౌడ్‌ పాల్గొన్నారు.

ధర్మారం: సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌ చేస్తూ ధర్మారం మండల పరిషత్‌ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం 25వ రోజుకు చేరింది. కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఆకుల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్‌: పంచాయతీ కార్మికులు మండల పరిషత్‌ కార్యాలయంలో చేస్తున్న నిరసన దీక్ష కొనసాగించారు. కార్యక్రమంలో యూనియన్‌ మండలాధ్యక్షుడు కలవేన గట్టయ్య, సంపత్‌, రాజబాబు, లక్ష్మణ్‌, అంజి, రాయనర్సు, రామస్వామి, మధునయ్య, అనసూర్య, ఓదెమ్మ, లక్ష్మి, సురేశ్‌ పాల్గొన్నారు.

కమాన్‌పూర్‌: రామగిరి మండలంలో పంచాయతీ కార్మికులు చేపట్టి దీక్ష ఆదివారం కొనసాగింది. తమ సమస్యలు పరిష్కరించాలంటూ ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు రాజేశం సంఘీభావం తెలిపారు.

వినూత్న నిరసన

జూలపల్లి: మండల కేంద్రంలోని దీక్షా శిబిరంలో పాల్గొన్న కార్మికులు తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయం పరిసరాల్లో గడ్డిని తొలగించి నిరసన తెలిపారు. కార్మికులు పురుషోత్తం, నాగయ్య, రాంచంద్రం, శంకర్‌, లచ్చవ్వ, బాణయ్య, మధు, భాస్కర్‌ ఉన్నారు.

నియామకం

✦కాంగ్రెస్‌ కార్పొరేషన్‌ అధ్యక్షుడిగా రమేశ్‌

గోదావరిఖని: కాంగ్రెస్‌ రామగుండం కార్పొరేషన్‌ ఓబీసీ సెల్‌ అధ్యక్షుడిగా గట్ల రమేశ్‌ను నియమించారు. ఈమేరకు డీసీసీ అధ్యక్షుడు ఎంఎస్‌ రాజ్‌ఠాగూర్‌ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్‌ మాట్లాడుతూ కాంగ్రెస్‌ నియామావళి పాటిస్తూ పార్టీ బలోపేతానికి పనిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో రామగుండం నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో పార్టీ జెండా ఎగిరేసేలా బీసీలందరినీ ఏకతాటి మీదికి తీసుకురావాలని పిలుపునచ్చిరు. కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్‌ అధ్యక్షుడు పెండ్యాల మహేశ్‌, కార్పొరేట్‌ ముస్తఫా పాల్గొన్నారు.

✦అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర సలహాదారుడిగా లక్ష్మయ్య

జ్యోతినగర్‌: అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర సలహాదారుడిగా కనపర్తి లక్ష్మయ్యను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కొలె జగన్నాథచారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు చెన్నయ్య చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, రాష్ట్ర కోశాధికారి ఆవంచి మురళికి కృతజ్ఞతలు తెలిపారు.